

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
ఆదివారం 24 ఆగస్టు 2025 7 పేజీలు



# పెన్షన్ పొందేందుకు ఇక ముఖమే గుర్తింపు



## - వృద్ధులకు తొలిగిపోతున్న వేలిముద్ర బాధలు
## - ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌తో సేవలు




**సూర్య జిల్లా నిజామాబాద్ ప్రతినిధి**

పింఛన్ కావాలంటే.. వేలిముద్రలు వేయాలంటారు కానీ చేతి వేళ్ళు సహకరించడం లేదు ఇప్పుడు ఎలా... ఇదే వృద్ధుల గుండెల్లోని మాట. కానీ ఇక ఆ ఇబ్బంది తిరుగులేని గతంగా మారబోతోంది. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఫేస్ స్కాన్ విధానం వృద్ధుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపబోతోంది. వయస్సు రీత్యా వేలిముద్రలు సరిగా అందక ఇబ్బందులు పడుతున్న వారికి ఇది వరం కాబోతుంది. మళ్లీ మళ్లీ వేళ్ళు తిప్పుతూ బయోమెట్రిక్ వేదికల చుట్టూ తిరిగే రోజులు పోయాయి. ఇక నుంచి మొబైల్ ఫోన్ కెమెరా ముందు ముఖం చూపితే చాలు, పింఛన్ డబ్బులు వృద్ధుల చేతిలోకి చేరుకుంటాయి. (మిగతా 2లో)

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య బిక్కనూర్**

అధికారులు గ్రామాలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. శనివారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భ ంగా ఆరోగ్య ఉప కేంద్రంలో డెంగ్యూ, మలేరియా వ్యాధు లకు సంబంధించిన మందులను పరిశీలించారు.గ్రామంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకు న్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం స్థానికజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఉపాధ్యా యుల హాజరు రిజిస్టర్, విద్యార్థుల రిజిస్టర్ లను పరిశీలించారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్య బోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా విద్యా బోధన ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సంభాషించిన కలెక్టర్ పలువురు విద్యార్థులకు ప్రోత్సా హక బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి పనులను పరిశీ లించారు. పలువురి లబ్ధిదారులను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సోమవారం లబ్ధిదారులకు బిల్లులు అందేలా సంబం ధిత అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో



లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా గ్రామ పంచా యతీ కార్యదర్శులు ప్రత్యేక పర్య వేక్షణ చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎమ్మార్వో సునీత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఇంచార్జ్ జిల్లా ఉపవైద్యాధి కారి విద్య, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి, మండల వైద్యాధికారి హేమీమా, గ్రామ పంచాయతీ కార్యదర్శి దయాకర్ రెడ్డి, హౌసింగ్ శాఖ అధికారులు, ఆరోగ్య సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది ఉన్నారు.





# అధిక వడ్డీ వ్యాపారులపై పోలీసుల దృష్టి

## - పలువురి ఇళ్లల్లో సోదాలు..
## - 13 లక్షల 97 వేల 600 నగదు స్వాధీనం.. ఏడుగురిపై కేసు నమోదు.

**సూర్య ఆర్మూర్**

ఆర్మూర్ పోలీసులు వడ్డీ వ్యాపారులపై ఆకస్మికంగా దాడులు నిర్వహించడంతో చర్చనీయశంగా మారింది. వడ్డీల పేరుతో అమాయకుల అవసరాలను ఆసరా చేసుకొని సొమ్ము చేసుకుంటున్న అధిక వడ్డీ వ్యాపా రుల గుండెల్లో గుబులు మొదలైంది. సామాన్య ప్రజల పై మోయలేని భారం మోపుతూ అధిక వడ్డీలు వసూ లు చేయడం పరిపాటుగా మారింది. కాగా ఎప్పుడు ఏ సమయాన ఏ అక్రమ వడ్డీ వ్యాపారి ఇండ్లలో, ఆఫీసు ల్లో, సోదాలు జరుగుతాయోనన్న భయం వడ్డీ వ్యాపా రుల్లో నెలకొంది. ఈ విషయమై ఉన్నతాధికారుల ఆదేశం మేరకు పోలీసులు దృష్టి సారించారు. దీనిలో భాగంగా ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలువురు వడ్డీ వ్యాపారుల ఇళ్లల్లో శనివారం ఉదయం నుంచి సోదాలు నిర్వహించారు. మెరుపు దాడులు చేస్తూ అధిక వడ్డీ వ్యాపారుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించి కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. ఆర్మూర్ మండలంలోని సుర్బిర్యాల్ గ్రామంలో ఒక వడ్డీ వ్యాపారి ఇంట్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. అనంతరం ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పలువురు వ్యక్తుల తో పాటు రాజారాం నగర్, మహాలక్ష్మి కాలనీ, ప్రీమియర్, వర్ష అపార్ట్మెంట్ పక్కన గల కాలనీలో నివాసముంటున్న వడ్డీ వ్యాపారుల ఇండ్లలో సోదాలు నిర్వహించారు. పట్టణంలోని రాజారాం నగర్ కాలనీలో నివాసముంటున్న ఒక వ్యాపారి ఇంట్లో పోలీసులు సోదాలు చేశారు. అధిక వడ్డీ (మిగతా 2లో)

# అటవీ భూములను అన్యక్రాంతం చేస్తే చర్యలు తప్పవు

**- కొండాపూర్ అటవీ ప్రాంతంలో అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగిస్తాం...!**

**- ఎల్లారెడ్డి అర్బన్ పార్క్ పనులను పరిశీలించిన డీఎఫ్ఓ నిఖిత ...!**

**సూర్య,ఎల్లారెడ్డి.**

పోడు భూముల పట్టాలు పొందిన వారు పక్కన ఉన్నఅటవీ భూములను కబ్జా చేస్తే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకొని వారి పట్టాలను రద్దు చేస్తామని డిఎఫ్ఓ నిఖిత అన్నారు, శనివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని సుమార్కెట్ బైపాస్ వద్ద వున్న అటవీ శివారులో నిర్మిస్తున్న అర్బన్ పార్క్ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యతతో పాటు





పనులు వేగవంతంగా నిర్మించాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు అర్బన్ పార్కు ఆవరణ లో తిరిగి పార్క్ పనులను పరిశీలించారు అనంతరం ఎల్లారెడ్డి రేంజ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అటవీ భూములు అన్యక్రాంతం చేసిన ,వారిపై అటవీ యాక్ట్ ప్రకారం చర్యలు తప్పవని కలప స్మగ్లర్లపై కూడా అధికారులు నిత్యం పర్యవేక్షిస్తున్నారని అదేవిధంగా అటవి భూముల రక్షణ కొరకు చుట్టూ కందకాలు తవ్వించడం జరిగిందని, ఈ సంవత్సరం రెండు లక్షల చెట్లు నాటడం లక్ష్యం ఉండగా ఇప్పటి వరకు 42వేల మొక్కలు నాటించామని మిగతా మొక్కలను త్వరలో నాటి లక్ష్యాన్ని పూర్తి చేస్తా మని అన్నారు. కొండాపూర్ అటవీ ప్రాంతంలో అక్రమంగా నిర్మించి న షెడ్ లను తొలగించి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు . అటవీ సంరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకో వాలని కోరారు ,ఈ కార్యక్రమం లో ఎఫ్ డి ఓ రామకృష్ణ, ఎఫ్ ఆర్ ఓ చైతన్య కుమార్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు

## పెన్షన్ పొందేందుకు ఇక ముఖమే గుర్తింపు

(మొదటి పేజి తరువాయి)

ఈ నెల నుంచే ఈ వ్యవస్థ అమల్లోకి రానుందని అధికారులు తెలియజేసారు. "వృద్ధుల ప్రయోజనాల కోసం, మృతుల పేర్లపై నకిలీగా పెన్షన్ తీసుకునే అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా లబ్ధిదారుల ముఖాన్ని స్కాన్ చేసి, వారి వివరాలను ధృవీకరించి పింఛన్ అందజేస్తారు. ఇప్పటికే కొన్ని చోట్ల ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయిందని, తద్వారా వృద్ధుల సౌకర్యం పెరిగిందని అధికారులు వెల్లడిస్తున్నారు. పేద వృద్ధులకు పెన్షన్ అంటే భరోసా... ఇప్పుడు ఆ భరోసా మరింత సులభంగా, సురక్షితంగా అందనున్నందుకు లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ గుర్తింపు యాప్ తో పెన్షన్లు ఇవ్వడం వల్ల వృద్ధులు, వేలిముద్రలు రాని వారికి ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు చెందిన వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు చేయూత ఇవ్వాలని ఉద్దేశంతో చేయూత పథకం వలన ప్రతి నెలా లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులను ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు.పంచాయతీ కార్యదర్శులు బిల్ కలెక్టర్లు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ద్వారా నూతనంగా ప్రభుత్వం రూపొందించిన ముఖ గుర్తింపు ప్రత్యేక యాప్ ద్వారా పెన్షన్ అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ నెల నుంచి కొత్త విధానంలోనే పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పింఛన్ విభాగం సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి పంపిణీ పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే అప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## సి సి రోడ్డు పనులు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి...!

**సూర్య,ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని జంగమాయపల్లి గ్రామంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు శనివారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో సి సి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్ పర్సన్ రజిత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ జంగమాయపల్లి గ్రామంలో ఎస్ సి వాడా లో రోడ్లు అధ్వాన్నంగా ఉన్న విషయాన్నీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం తో ఎమ్మెల్యే వెంటనే చొరువ తీసుకోని సి ఆర్ ఆర్ నిధులతో 15 లక్షల సి సి రోడ్డు పనులను ఇవ్వటం జరిగిందని తెలిపారు. సీసీ రోడ్డు అభివృద్ధి 15 లక్షల మంజూరు చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కు గ్రామస్తుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా గౌడ్,మాజీ సర్పంచ్ నాగభూషణం, పౌలు, రాములు , పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు..!

## వికలాంగులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం మందకృష్ణ మాదిగ

**సూర్య,బీర్కూర్**



ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని మందకృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం రోజు బీర్కూరు మండల కేంద్రంలో నిర్వహించి నటువంటి మహా గర్జన సన్నాహక సభలో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రకటించినటువంటి మ్యానిఫెస్టోలో వికలాంగులకు పెన్షన్ 6000 రూపాయలు, అదేవిధంగా వృద్ధులకు మరియు వితంతువులకు 4000 పెన్షన్లు ఇస్తామని బూటకపు హామీలను ప్రకటించి ఇప్పుడు మొండి చేయి చూపడం తగదని ఆయన హెచ్చరించారు. రాబోవు రోజులలో హామీలను నెరవేర్చకపోతే ఎమ్మార్పీఎస్ తరఫున ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తామని ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల తరఫున ప్రశ్నించే గొంతికనై నిలబడతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల సమితి జిల్లా అధ్యక్షులు కుమ్మరి సాయిలు, వీహెచ్పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి, కామారెడ్డి జిల్లా ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ మంతాని సామెల్, గంగారం, రాములు పాల్గొన్నారు.

## అధిక వడ్డీ వ్యాపారులపై పోలీసుల దృష్టి

(మొదటి పేజి తరువాయి)

వ్యాపారానికి సంబంధించిన ముఖ్యమైన దస్తా వేజులను స్వాధీనం చేసుకున్నారు.కాగా ఎప్పుడు ఏ సమయాన ఏ అక్రమ వడ్డీ వ్యాపారి ఇండ్లల్లో, ఆఫీసుల్లో సోదాలు జరుగుతాయోనన్న భయం వడ్డీ వ్యాపారంలో నెలకొంది. పోలీసు బృందాలు దాడులు చేస్తే ఏ విధంగా తప్పించుకోవాలనోనని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. పోలీసులు సేకరించిన డాటా ప్రకారంగా అధిక వడ్డీ వ్యాపారుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. దాడుల విషయమై ఆర్మూర్ సీఐ సత్యనారాయణ గౌడ్ ను "సూర్య" వివరణ కోరగా ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అధిక వడ్డీ వ్యాపారులపై వచ్చిన ఫిర్యాదు మేరకు సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి ఎలాంటి లైసెన్స్ పొందకుండా వస్తువులు తాకట్టు పెట్టుకొని ప్రామిసరీ నోట్లు, ఖాళీ చెక్కులపై సంతకం తీసుకొని భయపెడుతూ అధిక వడ్డీలు వసూలు చేస్తున్న ఏడుగురిని గుర్తించారు. వీరి వద్ద నుండి 13 లక్షల 97,600 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు. ఈ దాడుల్లో సుమారు 7 కోట్ల విలువగల ప్రామిసరీ నోట్లు చెక్కులు బాండ్లు ఉన్నట్లు ఆయన వివరించారు. ఎవరైనా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అధిక వడ్డీలు తీసుకుంటూ అమాయకులను ఇబ్బందులకు గురి చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. కాగా గతంలో కొందరు తీసుకున్న అధిక వడ్డీ డబ్బులు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడ్డ సందర్భాలు ఉన్నాయి. మరికొందరు అధిక వడ్డీలు కట్టినప్పటికీ వారు పెట్టే ఇబ్బందులను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు మర్చిపోలేము. ఏది ఏమైనప్పటికీ అధిక వడ్డీ వ్యాపారులను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఎంపీడీవో నరేష్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్లకు సరైన ఔషధాలు ఇవ్వాలని పేర్కొన్నారు.ఆరోగ్య కేంద్ర పరిసర ప్రాంతంలో పారిశుద్యాని సరిగ్గా నిర్వహిస్తు ఆస్పత్రిని పరిశుభ్రమైన వాతావరణంలో ఉంచాలన్నారు. కాలానుగుణంగా జ్వరాలను నివారించడానికి అన్ని గ్రామాల్లో హెల్త్ క్యాం పులు ఏర్పాటు చేసి సరైన మందులు ఇవ్వాలని తెలిపారు.సకాలంలో మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.వీరి వెంట ఎంపిఓ మలహరి, ఆర్డబ్ల్యూఎస్ ఈ రజనీకాంత్,ఆరోగ్య వైద్య సిబ్బంది ఉన్నారు.

## బిజెపి సన్నహాక సమావేశం

**సూర్య- నవీపేట్**



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు జిల్లా పర్యటన సందర్భంగా పోతంగల్ శివారులో గల ఎంఆర్ ఎల్ గార్డెన్ లో మండల అధ్యక్షులు ద్యాగ సరిన్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ మండల సన్నహాక సమావేశం శనివారం నిర్వహించారు. నియోజకవర్గము నుండి జిల్లా కమిటీ సభ్యులుగా నియమితులైన మైస రాధా, రామచందర్, శ్రీధర్, పిల్లి శ్రీకాంత్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా మొదటి సారి సోమవారం జిల్లాకు విచ్చేస్తున్న రామచంద్ర రావు కు స్వాగతం పలికి సన్మానించేందుకు అధిక సంఖ్యలో తరలిరావాలని. ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసే పలు కార్యక్రమాల్లో పాల్గొని విజయ వంతం చేయాలని కోరినారు. అనంతరం మండల ఎస్టీ మోర్చా అధ్యక్షు లుగా వీరేందర్ ను నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు రాజేందర్ గౌడ్, భూషణ్, శ్రీనివాస్ గౌడ్ నాగభూషణం, ఆనంద్, గణేష్, రాము, భాను గౌడ్, లక్ష్మణ్, సాయ న్న, ప్రవీణ్ శక్తి కేంద్ర ఇన్చార్జిలు బిజెపి మండల శాఖ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## గణేష్ శోభాయాత్ర మార్గం పరిశీలన

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర వెళ్లే మార్గాలను శనివారం ప్రభుత్వ అధికారులు పరిశీలించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాల విద్యుత్ తీగలు, కేబుల్ టీవీ వైర్లతో పాటు ఆటంకం కలిగించే చెట్ల కొమ్మలను పరిశీలించారు. గణేష్ నిమజ్జన శోభాయాత్ర సురక్షితంగా మరియు సజావుగా సాగేలా రోడ్లు, విద్యుత్ లైన్లు మరియు ఇతర అవరోధాలను తొలగించేందుకు సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, ఏడిఈఈ ప్రశాంత్ రెడ్డి, ఏఈ ఆనంద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రవీంద్ర నాయక్, కారోబార్ రమేష్, నరేందర్ రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ బస్ ఎత్తివేయాలని మహిళల ధర్నా...

**సూర్య కామారెడ్డి టౌన్**



కాంగ్రెస్ పాలనలో బస్ చార్జీలు పెంచారు ఆడవారికి ఫ్రీ బస్సు పెట్టడం ద్వారా మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి మహిళలు చాలా అసహనానికి కోపం దృక్తులు అవుతున్నారు దీని ద్వారా సమాజంలో చిన్న చూపు కావడం కాకుండా మహిళలకు రవాణా సౌకర్యాలు చాలా ఇబ్బందిగా మారినాయి ఫ్రీబస్ వలన ఈ కాంగ్రెస్ పాలనలో రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని, సీఎం డౌన్ డౌన్ అంటూ మహిళలు కామారెడ్డి కొత్త బస్టాండ్ ఆవరణలో మహిళా ధర్నా చేయడం జరిగింది

## ముగ్గురికి గాయాలు

**సూర్య- నవీపేట్**



మండలంలో గల గాంధీనగర్ సమీపంలో ఎదురు ఎదురుగా రెండు ట్రాలీ ఆటోలు శనివారం ఢీకొనడంతో పోతంగల్ గ్రామానికి చెందిన ఇద్దరు, దర్యాపూర్ కు చెందిన ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో జిల్లా కేంద్రంలో గల ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద విషయమై పోలీసులను సంప్రదించగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై తిరుపతి తెలిపారు.

# సమాచార హక్కు చట్టం భారత పార్లమెంటు చేసిన ఒక చట్టం

## - రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం

**సూర్య కామారెడ్డి టౌన్**

సమాచార హక్కు చట్టం భారత పార్లమెంటు చేసిన ఒక చట్టం అని సమాచార హక్కు చట్ట రాష్ట్ర డైరెక్టర్ యం. ఏ. సలీం అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా సమీపంలోని డ్రైవర్స్ కాలనీలో ఉన్న ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలో సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ పౌరులు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని పొందేందుకు సమాచార హక్కు ద్వారా సమాచారాన్ని పొందుతారన్నారు. ఈ చట్టం ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత, జవాబుదారీత నాన్ని పెంచడానికి ఉద్దేశించబడింద న్నారు. దీని కింద, పౌరులు పత్రాలు, రికార్డులు, ఎలక్ట్రానిక్ డేటా వంటి సమాచారాన్ని అభ్యర్థించవచ్చన్నారు. ముఖ్య



ఉద్దేశ్యాలు ప్రభుత్వ సంస్థల పనితీరులో పారదర్శకతను పెంచడం, ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండేలా చూడటం, పౌరులకు సమాచారాన్ని పొందే హక్కును చట్టబద్ధం చేయడం సమాచార హక్కు చట్ట ఉద్దేశం అన్నారు. భారతీయ పౌరులు ఏ ప్రభుత్వ సంస్థలోనైనా సమాచారం కోసం లిఖితపూర్వకంగా అభ్యర్థన చేయవచ్చని, సమాచార నిబంధన పౌరులు అభ్యర్థించిన సమాచారాన్ని 30 రోజుల లోపు అందించాలన్నారు. ప్రజా అధికారి, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుండి సమాచారాన్ని పొందవచ్చని, అప్పీలు సమాధానం రాకపోతే లేదా అసంతృప్తిగా ఉంటే పౌరులు మొదటి అప్పీలేట్ అధికారిని సంప్రదించవచ్చన్నారు. భారతదేశ పౌరులు మాత్రమే ఈ చట్టం కింద సమాచారం కోసం అభ్యర్థనలు చేయవచ్చానారు. సమాచార హక్కు చట్టం 2005 అక్టోబర్ 12, 2005న భారతదేశమంతటా అమలులోకి వచ్చిందన్నారు. అనంతరం విద్యార్థులకు బుక్స్, పరీక్ష ప్యాడ్ లను అందజేసిన కేతు రమణారెడ్డిని అభినందించారు. ఇటీవల ప్రభుత్వ అవార్డు అందుకున్న నాజియా మస్రత్ ను పాఠశాల, సమాచార హక్కు చట్టం ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు గోపాల్, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సలహాదారు కేతు రమణ రెడ్డి, అడ్వకేట్ ఈక శ్రీనివాస్ రావు, మోసార్ల శ్రీకాంత్ రెడ్డి, చారి, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కు బిజెపి వినతిపత్రం

**సూర్య బాన్సువాడ రూరల్**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయ కత్వ పిలుపు మేర కు స్థానిక సమస్యలపై భాజపా నాయకులు శనివారం మండల తహసిల్దార్ వరప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు దెబ్బతిన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి మం డల రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీల నువిస్మరిం చిందని, ప్రజల ను మభ్యపెడు తోందని ఆరోపించారు. గ్రామాలలో ప్రజలు తీవ్ర ఇబ్బంది లు ఎదుర్కొంటున్నారని, రైతుల కు హామీ ఇచ్చిన సన్న రకం బియ్యం బోనస్ ఇప్పటికీ అందలేదని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాల్లో దోమల బెడద, కుక్కల బెడద, కోతుల బెడద తీవ్రంగా పెరిగిన నేపథ్యం లో తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో భాజపా ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, రూరల్ మండల్ ఇన్చార్జ్ చిదుర సాయిలు, జిల్లా జడ్పి సభ్యులు తూప్తి శివప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చీకట్ల రాజు, మండల ప్రధాన కార్యదర్శి దత్తు కుమార్, మాజీ మండల అధ్యక్షు లు సాయి బాబా, నాయకులు నాగరాజు, సాయి రెడ్డి, లక్ష్మణ్, సంతోష్, దత్తు, హనుమాన్లు, సురేష్, సందీప్, ప్రకాష్, మోహన్, విశ్వనాథ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీవాసులకు రహదారి సమస్యలు

**సూర్య నసురుల్లాబాద్**



మండలంలోని దుర్కి గ్రామ శివారులోని కాలనీ వాసులు రహదారి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా ప్రధాన రహదారి నుండి కాలనీకి వెళ్లే మార్గం గుంతలు, పిచ్చిమొక్కలు, ముల్లపొదలతో నిండిపోయి అడుగుపెట్టలేని స్థితి ఏర్పడింది. దీంతో పాటు రహదారి వెంబడి విషసర్పాలు సంచరిస్తుండటంతో భయాందోళనకు గురవుతున్నట్లు వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై గ్రామ పంచాయతీ అధికారులకు పిర్యాదు చేసినా ఎటువంటి స్పందన లేదని వాసులు ఆరోపించారు. ఇళ్ల టాక్స్ మాత్రం క్రమంగా వసూలు చేస్తున్న అధికారులు పరిశుభ్రత, రహదారి పరిరక్షణలో విస్మరించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి రహదారిని శుభ్రపరచి, కాలనీవాసులను సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయాలి

**సూర్య- బిక్కనూర్**



ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇ చ్చిన 6 గ్యారం టీలను అమలు చేయా లని, మండల బిజెపి పార్టీ అధ్య క్షుడు ఉప్పరి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఇచ్చిన హామీలను నెర వేర్చాలంటూ స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు బిజెపి పార్టీ ఆధ్వ ర్యంలో ఆందోళన నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో సునీతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు రెండు లక్షల రుణమాఫీ జరగలేదని, కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న యూరియాను రాష్ట్ర ప్రభుత్వం కృత్తిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి తిరుమలేష్, పొన్నాల రంజిత్, అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ నరేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యుడు బసవ రెడ్డి, యాదగిరి గౌడ్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజశేఖర్ రెడ్డి, మండలం లోని అన్ని గ్రామాల బిజెపి పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో తిరుమలాపూర్ విద్యార్థుల కీర్తి

**సూర్య బాన్సువాడ రూరల్**




కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో బాన్సువాడ మండలం తిరు మలాపూర్ క్యాంప్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి కీర్తి తెచ్చుకున్నారు. 600 మీటర్ల పరుగు విభాగంలో పాఠశాలకు చెందిన విద్యార్థులు కడవాత్ బిం దు, బోడ నరేందర్ అద్భుత ప్రదర్శన చేసి జిల్లాలో రెండో స్థానం సాధించారు. సిల్వ ర్ మెడల్లు గెలుచుకుని పాఠశాల ప్రతిష్టను పెంచారు. వారి విజయంపై పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు కే. శ్రీనివాస్ సంతో షం వ్యక్తం చేశారు. గ్రామీణ పాఠశాలల నుంచే ప్రతిభా వంతు లైన క్రీడాకారులు వెలువడుతున్నారన్నారు .విద్యార్థులు క్రీడలతో పాటు చదువు లోనూ సమానంగా రాణించాలని ఆకాంక్షించారు. వ్యాయామ ఉపాధ్యాయు డు జే. పీర్య మాట్లాడుతూ, రోజువారీ క్రమశిక్షణతో శిక్షణ తీసుకుంటే విద్యా ర్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ మంచి ఫలితాలు సాధించగలర న్నారు. బిందు, నరేందర్ కష్టానికి ఇది నిదర్శనం అనిఅభినందించారు. ఉపాధ్యా యులు జీ. హనుమం డ్లు, జీ. ఆనంద్ కుమార్, బి. ప్రవీణ్ కుమార్, జీ. శంకర్, బి. విట్టల్ రెడ్డి, వి. పుష్పలత, ఎస్. నయాన్ కుమార్, మహేష్ నాయక్ లు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**సూర్య- బిక్కనూర్**




విద్యార్థులు పాఠ్యపుస్తకాలలోని చదువుతోపాటు తమ ఆలోచనలకు అనుగుణంగా ఆలోచనలు చేసి శాస్త్రవేత్తలుగా ఎదగాలని, మండలంలోని సిద్ధిరామేశ్వర్ నగర్ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల సైన్స్ అధ్యాపకుడు ఆనంద్ చెప్పాడు. శనివారం జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అంశంపై పట్టు సాధించి అవగాహన కలిగి ఉండాలన్నారు. దేశ శాస్త్రవేత్త లు సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకొని గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ కిషన్, జూనియర్ వైస్ ప్రిన్సి పల్ దేవలక్ష్మి, అధ్యాపకులు సంతోష్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

## బోర్లం పాఠశాలలో CPS విద్రోహ దినం

**సూర్య బాన్సువాడరూరల్**



బాన్సువాడ మండలం బోర్లం ప్రాథమిక పాఠశాలలో CPS విద్రోహదినం/బ్లాక్ డే సందర్భంగా శనివారం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణలో CPS ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే ఇప్పటికీ ఆ వాగ్దానం నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేనిపక్షంలో ఉద్యోగుల JAC పిలుపు మేరకు సెప్టెంబర్ 1న హైదరాబాద్ నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్‌లో లక్షమంది ఉద్యోగులు ఐక్యంగా చేరినిరసన వ్యక్తం చేయ నున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపి, చైతన్య, సత్యనారాయణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెద్ద కోడప్గల్ ఉన్నత పాఠశాలలో టిఎల్‌ఎం మేళా

**సూర్య పెద్ద కొడప్గల్**



పెద్ద కొడప్గల్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయుల బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తమ తమ సామాగ్రిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక పద్ధతులలో బోధన సామాగ్రిని వినియోగిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు. తాసిల్దార్ దశరథ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు కమల, వడ్లం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వల్లభరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాక్య పిఆర్టియు మండల అధ్యక్షులు జగదీష్ ప్రధాన కార్యదర్శి కిషోర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక గాంధీ చౌక్ వద్ద శనివారం అమావాస్య సందర్భంగా మండల కేంద్రంలోని అమావాస్య అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద సేవా సమితి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నప్రసాదా కార్యక్రమానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలివచ్చి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అమావాస్య అన్నప్రసాద సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలోనే పనులు

**- రాష్ట్ర ఇంటర్ బోర్డు జిల్లా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఇంటర్మీడియట్ విద్య బలోపేతం కోసం ప్రభుత్వం జూనియర్ కళాశాలలకు కేటాయించిన నిధులను ఖర్చు చేయడం అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలోనే జరగాలని రాష్ట్ర ఇంటర్ బోర్డు నిజామాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న అన్నారు. శనివారం సాయంత్రం నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య కార్యాలయంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ అధ్యక్షతన జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ ల సమావేశం జరిగింది. ప్రత్యేక అధికారి శ్రీ దాసరి ఒడ్డెన్న మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో వివిధ మరమ్మత్తు పనులు, అభివృద్ధి పనులు చేపట్టడానికి గాను ఇంటర్ బోర్డు కేటాయించిన నిధులను అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్, ప్రిన్సిపల్ జాయింట్ అకౌంట్ తెరవాలని అన్నారు. మరమ్మతులు , అభివృద్ధి పనులు అమ్మ ఆదర్శ



కమిటీ ఆధ్వర్యంలో చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారా ఆన్లైన్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని ఆదేశించారు. కళాశాలలో విద్యార్థులు హాజరు శాతాన్ని పెంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. కళాశాలకు రాని విద్యార్థులను రప్పించేందుకు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో అధ్యాపకులు కళాశాలకు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. 2025 - 26 విద్యా సంవత్సరంలో కళాశాలలలో చేరిన విద్యార్థుల డేటాను కంప్యూటర్లలో నిక్షిప్తం చేయడంతో పాటు విద్యార్థుల యు డైస్ పూర్తి చేయాలని అలాగే అపార్, పెన్ నంబర్లను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే కళాశాలలో ఫిజిక్స్ వాలా ఆన్లైన్ తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించాలని రాష్ట్ర ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి జో ఆదేశించారు. అలాగే అన్ని కళాశాలలలో విద్యార్థుల మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పెంచేందుకు వారంలో ఒకరోజు కచ్చితంగా క్రీడలను నిర్వహించాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యా అకడమిక్ సెల్ ప్రతినిధి నర్సయ్య, జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ లు పాల్గొన్నారు

## మండలంలో ఘనంగా పొలాల అమావాస్య

**సూర్య రెంజల్**



మండలంలోని దూపల్లి, రెంజల్, నీలా, సాటాపూర్, కళ్యాపూర్ గ్రామాలలో శనివారం పొలాల అమావాస్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.శ్రావణ మాసంలో బహుళ పక్ష అమవాస్య రోజున పోలాల అమావాస్యగా ఆచరిస్తారు. స్త్రీల సౌభాగ్యం కోసం, సంతాన,పిల్లల యోగం క్షేమం కోసం ఆచరించే వ్రతమే పొలాల అమావాస్య అంటారు. వ్యవసాయంతో అవినాభావ సంబంధం ఉన్న ఎడ్లను రైతులు సంపదగా, లక్ష్మీదేవి స్వరూపంగా భావిస్తారు. పొలాల అమావాస్య రోజున మట్టితో ఎడ్లు తయారు చేసుకుంటారు. మరికొందరు మట్టితో తయారుచేసిన ఎడ్లను కొనుగోలు చేసి తీసుకువచ్చి పీటల మీద పెట్టి పూలతో అలంకరిస్తారు. పిండి వంటలు చేసి, ఎడ్లకు నైవేద్యంగా సమర్పిస్తారు. నిజమైన ఎడ్ల ఉన్న వారు వాటికి స్నానాలు చేయించి, అందంగా అలంకరిస్తారు. ఆ తర్వాత ఆ ఎద్దులను ఆలయం చుట్టూ తిప్పుతారు. ఆ రోజు ఎడ్లతో ఎలాంటి పనులు చేయించరు. పూజ పూర్తయిన తర్వాత మహిళలు వాయనాలు ఇచ్చుకుంటారు. ఇలా చేయడం వల్ల పిల్లలకు, ఇంట్లో వాళ్లకు ఉన్న దోషాలు అన్నిపోతాయని చెబుతుంటారు. ఈ జన్మలోనే కాకుండా పూర్వజన్మలో చేసుకున్న పాపాలు సైతం పోతాయని నమ్ముతుంటారు. ఈ పండుగ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువతి, యువకులు, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

## బానిస వ్యాపారం రద్దు దినోత్సవం.. మానవత్వానికి విముక్తి దినం..

**సూర్య నసురుల్లాబాద్.**

మానవ చరిత్రలో ఎన్నో ఘోర అధ్యాయాలు ఉన్నాయి. వాటిలో అతి క్రూరమైనది బానిస వ్యాపారం. శతాబ్దాల తరబడి లక్షలాది మంది ఆఫ్రికా ఖండ ప్రజలను బలవంతంగా వారి ఇళ్లనుంచి దూరం తీసుకెళ్లి యూరప్, అమెరికా దేశాలలో తోటలు, గనులు, కార్మిక శాలలలో దాస్య జీవితం గడప నిచ్చారు. మానవుడిని వస్తువుగా మార్చిన ఈ వ్యాపారం సమాజాన్ని నాశనం చేసింది.అయితే కాలక్రమంలో మానవతా విలువలు మేల్కొన్నాయి. “మనిషి మనిషికి బానిస కాదు” నినాదంతో చైతన్యవంతులు, మతపెద్దలు, సంస్కృతికారులు పెద్ద ఉద్యమాన్ని చేపట్టారు. దీని ఫలితంగా 19వ శతాబ్దంలోనే బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా వంటి దేశాలు చట్టపరంగా బానిస వ్యాపారాన్ని రద్దు చేశాయి. అమెరికాలో అబ్రహాం లింకన్ చారిత్రక ఎమాన్సిపేషన్ ప్రొక్లమేషన్ ద్వారా బానిసత్వానికి శాశ్వత ముగింపుపలికారు.ఈరోజు ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే బానిస వ్యాపారం రద్దు దినోత్స వం మనకు చెబుతున్న సందేశం స్పష్టంగాఉంది. మానవుడి స్వేచ్ఛపై, గౌరవంపై ఎవరూ అధికారం చెలాయించే హక్కు లేదు.అయితే బానిసత్వం రూపం మార్చుకొని ఇంకా కొనసాగుతూనే ఉంది. మానవ అక్రమ రవాణా, చిన్నారుల శ్రమ దోపిడీ, బలవంతపు పనులు వంటి ఆధునిక బానిసత్వం సమాజాన్ని వేధిస్తోంది. కాబట్టి ఈ దినోత్సవం కేవలం చరిత్రను స్మరించుకోవడా నికే కాదు,ఆధునిక దాస్య రూపాలను అంతం చేసేందుకు కూడా ప్రేరణగా నిలవాలి. బానిస వ్యాపారం రద్దు మానవాళి సాధించిన గొప్ప విజయాలలో ఒకటి. సమానత్వం, స్వేచ్ఛ, గౌరవం అన్నవి ప్రతి మనిషి పుట్టుకతో పొందే హక్కులే. వాటిని కాపాడడం మన అందరి బాధ్యత.

## ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

**సూర్య నసురుల్లాబాద్.**




బాన్సువాడ నియోజక వర్గం, నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామంలోనీ ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వడిగ్రీ కళాశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.అంతరిక్ష పరిశోధనలో భారతదేశం సాధించిన విజయాలను స్మరించు కుంటూ,విద్యార్థుల్లో శాస్త్రసాంకేతిక రంగంపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ వేడుకలు జరిగాయి.కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్ మాట్లాడుతూ,భారతదేశం చంద్రయాన్,3 విజయంతో అంతరిక్ష పరిశోధనలో కొత్త చరిత్రను సృష్టించిందన్నారు .చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా ల్యాండ్ అవ్వడం భారత శాస్త్రవేత్తల ప్రతిభకు గొప్ప నిదర్శనం అని కొనియాడారు. ఇది కేవలం ఇస్రోకే కాదు,మొత్తం దేశానికి గర్వకారణం అన్నారు.అంతరిక్ష పరిశోధనల్లో అభివృద్ధి సాధించడం వలన వాతావరణ సూచనలు, టెలికమ్యూనికేషన్, వ్యవసాయం, వైద్య రంగం, రక్షణ రంగం వంటి అనేక రంగాలు లాభం పొందుతున్నాయి. రాబోయే రోజుల్లో అంతరిక్ష శాస్త్రంలో మరిన్ని ఉద్యోగా వకాశాలు ఉంటాయి.విద్యార్థులు ఈ రంగంపై ఆసక్తి పెంచుకుని పరిశోధనల దిశగా ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చంద్రయాన్, మార్స్ మిషన్, గగనయాన్ ప్రాజెక్ట్ గురించి వివరించారు. అంతరిక్ష పరిశోధనలో భారతదేశం ఎదు ర్కొన్న సవాళ్లు, విజయాలు, భవిష్యత్ లక్ష్యాలు గురించి ప్రత్యేకంగా చెప్పి విద్యార్థుల్లో జిజ్ఞాసను రేకెత్తించారు.

## CPS విధానాన్ని రద్దు చేయాలి
## సిపిఎస్ రద్దు చేసే వరకు విశ్రమించబోమ్

**సూర్య కామారెడ్డి టౌన్**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (TPUS) రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు కామారెడ్డి జిల్లా కలెక్టర్ TPUS కామారెడ్డి జిల్లా శాఖ తరపున శనివారం రోజున కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా TPUS జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ విధానం రద్దుచేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సెప్టెంబర్ 1, 2004 తర్వాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర బాధ్యులు మ్యాక రామచంద్రం, జిల్లా బాధ్యులు, లక్ష్మీపతి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మొక్కల పెంపకం పై అవగహన

**సూర్య మోపాల్**

సిర్పూర్ జడ్పిఎచ్ఎస్ విద్యార్థులకు పచ్చదనం, మొక్కల పెంపకం పై క్షేత్ర స్థాయిలో ఉపాధ్యాయులు అవగహన కలిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన విత్తన బంతులను గ్రామ శివారులో ని ఖాళీ ప్రదేశాల్లో వేయించారు. ప్రాదానోపాధ్యాయుడు సత్యనారాయణ, ఉపాధ్యాయులు మోహన్, శ్యామల తదితరులు ఉన్నారు.

## ఏఐయుకేఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయండి

**సూర్య రెంజల్**




ఈనెల 25, 26వ తేదీన తలపెట్టిన అఖిల భారత ఐక్య రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయ వంతం చేయాలని నా యకులు పిలుపు నిచ్చారు. శనివారం రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం(AIUKS) రాష్ట్ర నాయకులు పుట్టి నాగన్న, పార్వతి రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ నసీర్,ఒడ్డెన్న నాయకులు మాట్లా డుతూ... రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావ డానికి ముందురైతులకు సన్న వడ్ల తీస్తామన్న,రూపాయలు 500 బోనస్ తక్షణమే చెల్లించాలని, వానకాలం ఖరీఫ్ కు రైతులకు అవసరమైన యూరి యా, ఎరువులు పురుగు మందులు సబ్సిడీతో విరివిగా అందించాలని బ్లాక్ మార్కెట్ లో విక్రయిస్తున్న నకిలీ మందులను ఓ వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు రుణమాఫీ రైతు భరోసా ఏకకా లంలో అందరికీ అందించాలని ఇచ్చిన హామీలన్నింటిని, అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వము ఈ ఖరీఫ్లో రైతులకు ప్రకటించిన మద్దతు ధరలు బాగా తక్కువ ఉన్నాయి పంట ఖర్చులు ప్రకటించిన ఎం ఎస్పీ మధ్య ఉన్న లోటును రాష్ట్ర ప్రభుత్వం బోనాస్ రూపంలో అన్ని పంట లకు అందించే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంటలు గిట్టుబాటు ధరలపై Co2 స్వామినాథన్ సిఫార్సులను కై ఎం ఎస్ పి చట్టం చేయా లని డిమాండ్ చేశారు.రైతాంగ సమస్యల కోసం నిరంతరం రైతు సంఘం పోరాటం చేస్తుందన్నారు అందులో భాగంగా రాష్ట్ర మహాసభలు మహబూ బ్నగర్ పట్టణ కేంద్రంలో ఆగస్టు 25, 26 రోజుల్లో జరగనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మిద్దె పెద్దలు, ఎల్ గంగాధర్, గోపాల్, పోశెట్టి, జబ్బర్,సాయిలు. శివాజీ, లక్ష్మణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు శాంతి యూతంగా నిర్వహించుకోవాలి

**సూర్య మోపాల్**

వినాయక చవితి దసరా పండుగలను భక్తి శ్రద్దలతో శాంతి యూతంగా నిర్వహించుకోవాలని సీఐ సురేష్ కుమార్ పెర్కొన్నారు. మోపాల్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు గణేష్ నిమజ్జనం వరకు మండపాల నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంచార్జి తహసీల్దార్ సరిత, ఎస్ఎచ్ వో సుస్మిత పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేత

**సూర్య పెద్ద కొడప్గల్**




పెద్ద కొడప్ గల్ మండల కేంద్రం లో విద్యుత్ దీపాలు లేకపోవడంతో త్వరలో వినాయక చవితి పండుగ వస్తున్నందున వెంటనే విద్యుత్ దీపాలు పెట్టించాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ వెంకటకృష్ణ శర్మ, బిజెపి నాయకులు సర్కొం డవార్ రమేష్, తనజీ రావ్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కౌసల్యా దేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవాలయ సూచిక బోర్డు ఏర్పాటు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రం శివారులోని సిద్ధి రామేశ్వర ఆలయ సమీపంలో ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ సూ చిక బోర్డును భక్తుల సౌకర్యార్థం శ్రీ కౌసల్యాదేవి ఫౌం డేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, యూనివ ర్సల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు పెద్ద బచ్చగారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి సహకారంతో శనివారం ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కౌసల్యాదేవి ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ భక్తుల కోరిక మేరకు సూచిక బోర్డును ఏర్పాటు చేయించిన జ్ఞాన ప్రకాష్ రెడ్డికి భక్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్డీవో కు పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని సమస్యలపై శనివారం ఆర్డీవో పార్థ సింహారెడ్డి కి వినతి పత్రం అందజేశారు అనంతరం బిజెపి సీనియర్ నాయకులు, మర్రి బాల్ కిషన్, బిజెపి మాజీ సర్పంచ్ బత్తిని దేవేందర్, లు , కొండం గారి (పేలాల) రాములు, నర్సింలు పలు సమస్య పై మాట్లాడారు రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలనీ పోచారం కాలువ ద్వారా నీటి సరాపరకు కెనాల్ లో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి గ్రామాల్లో పిచ్చికుక్కలు ఎక్కువగా



తిరుగుతూ చిన్న పిల్లలను పెద్దవారిని పిచ్చికుక్కల బారి నుండి రక్షించాలి గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీలు లేక గ్రామపంచాయతీ పరిపాలన కొంటుపడింది కనుక స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాని కోరారు పట్టణ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు వేగవంతం చేయించి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన టువంటి మధ్యాహ్న భోజన అందించాలి రైతులకు సన్నవర్ల యొక్క బోనస్ 500 రూపాయలు త్వరగా చెల్లించి రైతులను ఆదుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సింలు పట్టణ అధ్యక్షులు రాజేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.మాజీ అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి.నరేష్. నర్సింహా రెడ్డి.జక్కుల అశోక్. బద్దుల రాములు. శంకర్. సాయిరెడ్డి. కాశినాథ్. మహేందర్.రాజు. కోవూరిబాలరాజు. రమేష్. గజానంద్. శివ. పండరి. బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు

## నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖ అధికారి

**సూర్య,బీర్కూర్**



నానో యూరియాతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటు న్నాయని వ్యవసాయ శాఖ అధికారి కార్తీక్ అన్నారు. శనివారం రోజు మండల కేంద్రంలోని రైతులకు పంట పొలాలపై నానో యూరియా గురించి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ నానో యూరియా డ్రోన్ ద్వారా వాడే విధానాన్ని ప్రయోగించి రైతులకు అవగాహన కల్పించారు. సంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నా యంగా నానో యూరి యాను ప్రవేశపెట్టడం ద్వారా రైతులకు ఖర్చులను తగ్గించి పంట దిగుబడులను పెంచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని 500 మిల్లీలీటర్ల నానో యూరియా 45 కిలోల సంప్రదాయ యూరియా బస్తాకు సమానమని ఇది మొక్కలకు మరియు నత్రజనికి మరింత సమర్థ వంతంగా అందిస్తుందన్నారు. దీంతో యూరియా వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తుందని నానో యూరియా వాడకంతో పంట దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు. యూరియా బస్తా ధరతో పోలిస్తే నానో యూరియా ధర చాలా తక్కువ అని, దీని ద్వారా నేల, గాలి, నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు నానో యూరియా వాడకం పై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. ఆయన వెంట ఏ ఈ ఓ మీనా, రైతులు నర్సారెడ్డి, గొల్ల రాజు, గంగాధర్ తదితరులు ఉన్నారు.

## క్షేత్రస్థాయిలో పంట పరిశీలన..

**సూర్య- నవీపేట్**



మండల పరిధిలో గల కోస్లి గ్రామ ంలో క్షేత్రస్థాయిలో వరి పంటలను శనివారం రైతు లతో కలిసి మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ పరిశీలించారు. వరి పంటను వివిధ రకాల తెగుళ్ళు, పురుగుల తో పాటు ఆకు ఎండు తెగులు ఎక్కువగా ఆశించినట్లు గుర్తించారు. ఆయన మాట్లాడుతూ. వరి పంటను బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు దుబ్బ దశ నుండి చివరి పొట్ట దశ వరకు ఆశించే అవకాశం ఉందని, ఈ తెగులు రావడానికి ఎడతెరిపి లేకుండా కురిసే చిరుజల్లులతో కూడిన వర్షాలు ప్రధాన కారణమని సూచించారు. 22-26 డిగ్రీల తక్కువ ఉష్ణోగ్రత నమోదు కావడం. అధిక మోతాదులో నత్రజని ఎరువులు వాడడం. తెగులును తట్టుకోలేని రకం పంట సాగు చేయడం వల్ల ఎండు తెగులు వ్యాపించి పంట దిగుబడి గణనీయంగా తగ్గుతుందని తెలిపారు.నివారణకు తెగులును తట్టుకునే వరి వంగడాలను ఎంచుకోవడంతో పాటు తెగులు లక్షణాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి సూచించారు. తొలి దశ క్షణాలు గమనించి నత్రజని ఎరువుల వాడకం తాత్కాలికంగా నిలిపివేసి మురు గునీరు లేకుండా చూసుకోవాలి.తెగులు దుబ్బు కట్టే దశ నుంచి చిరుపొట్ట దశలో ఆశించినట్లయితే కాపర్ ఆక్సిక్లోరైడ్ (సిఓసి) 3 గ్రాములుం 0.4 గ్రాములు ప్లాంటామైసిన్ లేదా 0.2 గ్రాములు ప్లాంటామైసిన్ లేదా, పోషామైసిన్ లేదా కాసుగామైసిన్ 5% ంకాపర్ ఆక్సిక్లోరైడ్ 45% డబ్ల్యూ పి 300 జిఆర్/ఎకరకు మందును పొలంలో మురుగు నీరు తీసివేసి పిచికారి చేయాలి. ఈ తెగులు నీటి ద్వారా వ్యాపించే అవకాశాలు ఉన్నం దున ఒక మడి నుంచి ఇంకో మడిలోకి నీరు ప్రవహించకుండా చూసు కోవాలని సూచించారు. ఆయనతో పాటు ఏఈఓ వినోద్, రైతులు పాల్గొన్నారు.

## సీఎంసీలోకి ఐఎంఎస్ఆర్ చైర్మన్ కు నో ఎంట్రీ

**- గేట్ వద్దే అడ్డుకున్న సెక్యూర్టీ సిబ్బంది**
**- లోనికి ప్రవేశించే యత్నం**
**- డిచ్ పల్లి సీఎంసి వద్ద ఉద్రిక్తత**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలంలోని నడిపల్లి వద్ద గల క్రిస్టియన్ మెడికల్ కళాశాల వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. సీఎంసీ కళాశాలలోకి వెళ్లేందుకు ఐఎంఎస్ఆర్ (ఇంటిగ్రేటెడ్ మెడికల్ సైన్స్ రీసెర్చ్ సెంటర్) చైర్మన్ షణ్మగ మహాలింగం ప్రయత్నించడంతో సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ ఘటన శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సీఎస్ఐ) ఆధీనంలోని వైద్య విద్య సంస్థ సీఎంసీతో గతేడాది ఐఎంఎస్ఆర్ సంస్థ ఒప్పందానికి వచ్చినట్లు తెలిసింది. అయితే అక్కడ పాలకమండలి నియామకంలో,పాలకవర్గ సభ్యుల నియామకాల్లో విభేదాలు బట్టబయలయ్యాయి. ఇటీవల కాలంలో సీఎంసీ నిర్వాహణ కోసం మెడికల్ కళాశాలలో చేపట్టిన డాక్టర్ల నియామకం, బోధనేతర సిబ్బంది,ఇతర సిబ్బంది నియామకంలో విభేదాలు బహిర్గతమయ్యాయి. అదే సమయంలో సీఎంసీ మెడికల్ కళాశాలకు ఎంసీఐ అనుమతి నిరాకరణ,సామాగ్రి కొనుగోళ్ళ వ్యవహారంలో చైర్మన్ కు,డైరెక్టర్ల మధ్య విభేదాలతో రచ్చకెక్కిన విషయం తెల్సిందే.ఈ విషయంలో ఇరువురు పోలీసులకు పరస్పర ఫిర్యాదులు చేసుకోగా కేసులు నమోదయ్యాయి.

## పాత పెన్షన్ అమలు కోసం నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

**సూర్య, నాగిరెడ్డి పేట్**



పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, నూతన పెన్షన్ విధానం కు వ్యతిరేకంగా మండల పిఆర్ టి యు (తెలంగాణ) మరియు తపస్ సంఘాల ఆధ్వర్యంలో శనివారం నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సిపిఎస్ వల్ల పెన్షన్ భద్రత కోల్పోతున్న ఉపాధ్యాయులు సెప్టెంబర్ ఒకటిని పెన్షన్ విద్రోహ దినమని పిఆర్ టి యు (తెలంగాణ) మండల అధ్యక్షుడు రాము పటేల్ తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ ను వెంటనే అమలు చేయాలని తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు వస్త్రాల రాజశేఖర్ డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నాకు ఉపాధ్యాయులందరూ సంఘాలకు అతీతంగా పాల్గొని ధర్నా ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ మండల ప్రధాన కార్యదర్శి సబాత్ కృష్ణ, సిపిఎస్ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు అవినాష్. గోపాల్ పేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### యూరియా లింకుపై చర్యలు తీసుకొని

## యూరియా కొరత తీర్చండి

**సూర్య- నవీపేట్**



వర్షాకాల పంట సాగు కొరకు యూరియా కొరత రైతులను ఇబ్బంది పెడుతుందని, రైతులకు యూరి యా కొరత లేకుండా చూడాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తాహసిల్దార్ రంజిత్ కుమార్ కు శనివారం వినతిపత్రం అంద జేశారు. యూరియా లింకుపై చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ సంద ర్భంగా దేవేందర్ సింగ్ మాట్లాడుతూ. వ్యాపారులు యూరియా కృత్రిమ కొరత సృష్టించి అన్నదాతలను ఇబ్బందులకు గురి చేస్తూ 270 రూపాయల బస్తాలు 8 వందల నుండి వేయి రూపాయలకు విక్రయిస్తున్నారని, అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరినారు. యూరియాకు ఇతర మందులను లింకు చేసి రైతులనుదోచుకుంటున్నారని, లింకు చేయడం నిబంధనలకు విరుద్ధమని దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతారని అన్నారు. ఈనెల 1న మండల కేంద్రంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి వ్యాపారస్తులు యూరియా లింకుకు పాల్పడితే చర్యలు తీసుకొని లైసెన్సు రద్దు చేయాలని మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ ను ఆదేశించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న ఓడ్డెన్న, పోశెట్టి, చిన్న రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరి సాగు నూతన పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం

**సూర్య బోధన్ రూరల్**



బోధన్ సాలూర మండలాల్లోని పెంటకుర్దు మరియు మందర్ణ గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అధికారులు రైతులకు వరి పంట సాగులో నూతన పద్ధతులపై అవగాహన కల్పించారు. నేరుగా వరి విత్తడం ద్వారా డైరెక్ట్ సీడెడ్ రైస్ డ్రం సీడర్, మరియు తడి-పొడి పద్ధతుల వినియోగం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ ఆధునిక పద్ధతులు అవలంబించడం వల్ల రైతులకు పెట్టుబడి భారం తగ్గడం, కూలీల ఖర్చు మరియు సమయం ఆదా కావడం, నీటి వినియోగం నియంత్రణలో ఉండడం వంటి లాభాలు ఉంటా యని తెలిపారు. అదేవిధంగా భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరు వులు, మందుల వినియోగం తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొ న్నారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ నుంచి డి. ఎస్. గణేష్ సాగర్ (బోధన్ ఏరియా మేనేజర్), బాపూజీ ఫణీంద్ర, పాల్గొని కార్యక్రమాన్ని విజయవం తం చేశారు.

## అనాధాశ్రమ పిల్లలకు అన్నదానం

**సూర్య ఆర్మూర్**



ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో గల తపస్వి అనాధాశ్రమ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు గుమ్మల మధు పుట్టిన రోజు సందర్భంగా పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు ఆకుల రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ సెక్రటరీ శ్రీనివాస్ కోశాధికారి గోపికృష్ణ సభ్యులు దాచేపల్లి సంతోష్, నసీరుద్దీన్, హల్జాపూర్ రాజేష్, బచ్చేవాల్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు ముగిసినప్పటికీ జాడ లేని కొత్త పెన్షన్లు

**- వికలాంగులకు,వితంతువులకు పింఛన్లు పెంచాలి -ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ప్రభుత్వానికి డిమాండ్**

**సూర్య,ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని బాలగౌడ్ ఫంక్షన్ హాల్లో వికలాంగుల సమస్యల పట్ల తెలంగాణ రాష్ట్ర ఎంఆర్పిఎస్ నాయకులు డాక్టర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వికలాంగుల పట్ల నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఎన్నికల సమయంలో వికలాంగులకు. 4000 నుంచి 6000 రూపాయల. వరకు పింఛన్లు. పెంచుతానని,వితంతువులకు పింఛన్లు పెంచుతానని, హామీ ఇచ్చి ప్రస్తుతం. చేతులు ఎత్తివేసారంటూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ. రేవంత్ రెడ్డి సర్కార్ పై తీవ్ర స్థాయిలో. ధ్వజమెత్తారు.ఓట్ల కోసం హామీ ఇచ్చి,గద్దెనెక్కిన తర్వాత రేవంత్ రెడ్డి. సర్కార్ హామీలు మరచి పోయిడు అంటూ, మందకృష్ణ మాదిగ రేవంత్ రెడ్డి సర్కార్ పై తీవ్ర స్థాయిలో. ధ్వజమెత్తారు.శనివారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలో జరిగిన మహా గర్జన



సందహాక సభకు ముఖ్య అతిథిగా హాజరైన పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ఎల్లారెడ్డి లో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం సభలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం కోసం,హామీలు ఇచ్చి, గద్దెనెక్కిన తర్వాత వాటిని మరిచిపోయాడంటూ,కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రంగా విమర్శలకు దిగారు.వికలాంగులకు 4000 నుంచి 6 వేల రూపాయల పింఛన్ పెంచుతానని,వితంతువులు, వృద్ధులకు 4వేల రూపాయల పింఛన్లు అందిస్తానని మాట ఇచ్చి మర్చిపోయాడు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పై మందకృష్ణ మాదిగ మండిపడ్డారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీల్లో ఒకటి కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదంటూ మందకృష్ణ మాదిగ ఆరోపించారు.ఒకవైపు అన్నదాతలు యూరియా కోసం పోరాడుతుంటే మరొకవైపు కాంగ్రెస్ల కుమ్ములాటలు సాగుతున్నాయని మందకృష్ణ మాదిగ విమర్శించారు.ప్రజల పాలన పక్కనపెట్టి,పార్టీ మారిన ఫిర్యాంపు దార్ల ఎమ్మెల్యేల విషయంలో,బిజీ బిజీగా గడుపుతున్నారని మందకృష్ణ మాదిగ ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సర్కార్ పై మండిపడ్డారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సంపూర్ణంగా నెరవేర్చే వరకు ఎంఆర్పిఎస్ తీవ్రంగా పోరాడుతుందని,ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సర్కార్కు మందకృష్ణ మాదిగ హెచ్చరించారు.రాష్ట్ర దివ్యంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షురాలు సుజాత, ఆదిమూ లం సతీష్, బట్టు సాయిలు, సుజాత సూర్య వంశీ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మంథని,భారీ సంఖ్యలో, వికలాంగులు,వితంతువులు, పాల్గొన్నారు.

## రోడ్లపై ఏర్పాటు చేసే గణేష్ మండపానికి ఇరువైపులా దారి విడిచి మండపాని ఏర్పాటు చేసుకోవాలి

**- మండపానికి ప్రక్క నుండి అంబులెన్సుః సామాన్య ప్రజానీకం వెళ్లడానికి దారి విడువవలెను**

**- ఖలీల్ వాడి లోని రవితేజ గణేష్ మండపనికి ఇరువైపులా దారి ఏర్పాటు - పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారి**

**సూర్య జిల్లా నిజామాబాద్ ప్రతినిధి**

అత్యవసర సమయాలలో అంబులెన్సు వెళ్లడానికి ఎక్కడ ఇబ్బందులు కలిగించకుండా , సామాన్య ప్రజలకు మరియు నడకదారిన వెళ్లే ప్రజలకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా గణేష్ మండపాలు రోడ్లపై ఏర్పాటు చేసేవారు మండపానికి ఎడమవైపు మరియు కుడి వైపున రహదారి వదిలి తమ గణేష్ మండపాన్ని ఏర్పాటు చేసుకోగలరని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఇందులో భాగముగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో సంబంధిత అధికారులు తమ పరిధిలో గల గణేష్ మండపాల యాజమానులకు, సంబంధిత




ఆర్గనైజర్లకు తెలియజేయడం జరిగింది.ఇందులో భాగముగా నిజామాబాద్ నగరంలో గల ఖలీల్ వాడిలో గల రవితేజ గణేష్ మండపం వద్ద నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఆదేశానుసారముగా రోడ్డు మధ్యలో గణేష్ మండపం ఏర్పాటు చేసిన ఇరువైపుల వాహనాదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ACP మస్తాన్ అలీ అద్వర్యంలో ఇన్స్పెక్టర్ ప్రసాద్ మరియు సిబ్బంది మండపం ఇరువైపులా గల హాస్పిటల్ బోర్డ్స్, మెట్లు మరియు పోల్స్ తొలగించి వాహనములు రావడానికి, వెళ్ళడానికి దారి ఏర్పాటు చేసినారు. కావున ప్రజలు గణేష్ మండపాన్ని ఏర్పాటు చేసే ముందు దారిలో ఏర్పాటు చేయకుండా జాగ్రత్తలు పాటించాలి దారిలో ఏర్పాటు చేసినట్లయితే రోడ్డుకు ఇరువైపులా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అసౌకర్యం కల్పించకుండా మరియు అంబులెన్స్ వెళ్లడానికి దారి విడిచి ఏర్పాటు చేసుకోగలరు. ఎల్లప్పుడు ప్రజలందరూ సంబంధిత పోలీసు వారికి సహకరించగలరని మనవి.

## కామారెడ్డిలో దొంగల హల్‌చల్.. మూడిళ్లలో చోరీలు

**సూర్య,కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలో దొంగలు హల్‌చల్ సృష్టిస్తున్నారు. తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్నారు. తాజాగా శుక్రవారం పట్టణంలోని స్నేహపురి కాలనీలో తాళం వేసి ఉన్న మూడిళ్లలో ఒకే రోజు చోరీకి



పాల్పడ్డారు. అర్ధరాత్రిలో కాలనీలోకి ప్రవేశించిన దొంగలు.. మూడు ఇళ్లలో 2 తులాల బంగారం, 30 తులాల వెండి, రూ.50 వేల నగదు ఎత్తుకెళ్లారు. అయితే బాధితుల వివరాలు మాత్రం పోలీసులు వెల్లడించడం లేదు. మరోవైపు చోరీకి పాల్పడుతున్నారంటూ కొందరి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సీసీ ఫుటేజీలో చోరీకి పాల్పడిన దొంగల దృశ్యాలు రికార్డయినట్లుగా తెలుస్తోంది. శనివారం ఉదయం కొన్ని సామాజిక మాద్యమాల్లో సీసీ ఫుటేజీల్లో చోరీకి పాల్పడినట్లుగా ఫొటో చక్కర్లు కొడుతోంది. ముగ్గురు వ్యక్తులు ఈనెల 22న తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో సంచరించినట్టుగా ఓ ఇంటికి సంబంధించిన సీసీ ఫుటేజీల్లో రికార్డు అయినట్లుగా తెలుస్తోంది. ముగ్గురు వ్యక్తులు తలకు క్యాప్ ధరించి ముఖాలు కనిపించకుండా కర్చీఫ్ కట్టుకున్నట్టుగా కనిపించింది. దాంతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురువుతున్నారు. ఇళ్లకు తాళంవేసి ఊళ్లకు వెళ్లాలంటే జంకుతున్నారు. పోలీసులు త్వరగా దొంగలను పట్టుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**సూర్య- బిక్కనూర్**

విద్యార్థులు పాఠ్యపుస్త కాలలోని చదువుతోపాటు తమ ఆలోచనలకు అనుగుణంగా ఆలోచనలు చేసి శాస్త్రవేత్తలుగా ఎదగాలని, మండలంలోని సిద్ధిరామేశ్వర్ నగర్ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల సైన్స్ అధ్యాపకుడు ఆనంద్ చెప్పాడు.

## నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**- ఏసీపీ ఎల్.రాజా వెంకటరెడ్డి**

**సూర్య మాక్లూర్**



నేరాల నియంత్రణ కోసమే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్టు నిజామాబాద్ ఏసీపీ ఎల్.రాజా వెంకట రెడ్డి అన్నారు.మాక్లూర్ మండల పరిధిలోని ఆర్టీసీ కాల నీలో మహాలక్ష్మి టెంపుల్ కమ్యూనిటీ హాల్లో నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్,మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ సెర్చ్) ప్రోగ్రాం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి వాహనాలు తనిఖీ చేశారు.అనంతరం ఏసీపీ ఎల్. రాజా వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.స్థానికంగా అనుమానితులు,అపరిచితులు ఉంటే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.సీసీ కెమెరాలు లేని గ్రామాలలో,కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఒకటో టౌన్ సీఐ రఘుపతి,సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ 6.9 లక్షల రూపాయలు మంజూరు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని పరిధిలోని బిచ్కుంద జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10 నూతన టాయిలెట్స్ నిర్మాణానికి ప్రత్యేక చొరవతీసుకున్న జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ బిచ్కుంద మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 300 మందికి సరిపడు టాయిలెట్స్ లేక విద్యార్థులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి రావడం జరిగింది. దీనితో జిల్లా కలెక్టర్ విద్యార్థుల అవసరం దృష్ట్యా జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ ( MPLADS) నిధుల నుండి 10 టాయిలెట్స్ బ్లాక్ నిర్మాణానికి 6,90,000 రూపాయలు శాంక్షన్ చేసి విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా మరుగుదొడ్లను నాణ్యతతో వేగంగా నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి రాజు ను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో నిధు లు విడుదల చేసిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యా ర్థులు మరియు గ్రామస్థులు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-వైద్యాధికారి రాంబాయి**

**సూర్య,లింగంపేట్**



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లింగం పేట్ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రాంబాయి అన్నారు.ఆమె శనివా రం లింగంపేట్ మండలంలోని సూరాయిపల్లి స్కూల్ తాండను ఎల్లారెడ్డి డివిజన్ సబ్ యూనిట్ అధికారి పాశం గోవింద్ రెడ్డి,డివిజన్ సామాజిక ఆరోగ్య అధికారి ఠాగూర్ ల ఆధ్వర్యంలో దోమల, లార్వా నివారణ చర్యలు చేపట్టారు.ఇంటి పరిసర ప్రాంతాలు పాత ఇనుప సామాన్లు,ప్లాస్టిక్ సామాన్లు,కొబ్బరి చిప్పలు,వాడి పడిసిన కొబ్బరి బోండాలు,ప్లాస్టిక్ గ్లాసులు,పాత రుబ్బురోలు,పాత టైర్లు ఇవన్నీ దోమలు ఉత్పత్తికి ప్రధాన స్థావరాలని పేర్కొన్నారు.అదేవిధంగా రోజు వాడుకునే నీటి డ్రమ్ములు, కులాయిలు, సిమెంట్ తోట్టిలో వారానికి రెండు సార్లు శుభ్రంగా కడుక్కొని రెండు మూడు గంటలు ఆరబెట్టి తిరిగి నీళ్లు నింపుకొని వాటిపైన మూతలు పెట్టాలన్నారు.మూతలు పెట్టిన యెడల దోమలు గుడ్లు పెట్టడానికి అవకాశం ఉండదన్నారు.దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు.దోమలు కుట్టకుండా శరీరం నిండా దుస్తులు ధరించాలన్నారు.చిన్నపిల్లలు,గర్భిణీలు జాగ్రత్తగా దోమల నివారణకు లేఅవుట్,వేపాకు పొగ,ఇతర నివారణ సాధనల ద్వారా పుట్టకుండా చేసుకోవాలన్నారు.అదేవిధంగా ఎప్పటికప్పుడు వేడి ఆహారం పదార్థం భుజించాలి అన్నారు.వేడి చేసి చల్లార్చిన నీటినే సేవించవలెనని తెలిపారు.ఎవరికైనా ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే స్థానిక ఆరోగ్య కర్తలను సంప్రదించాలన్నారు.ప్రతి ఒక్కరు అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సేవలు పొంది ప్రైవేట్ ఆస్పత్రిలో అనవసరమైన వైద్య ఖర్చులు పెట్టుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షరాలు చంద్రకళ, ఎమ్మెల్ హెచ్పి, హిమచందన,ఆరోగ్య కార్యకర్తలు సరస్వతి, ఇందిర, గంగమణి,రాజమణి స్వప్న ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రిలింగ రామేశ్వరాలయంలో కొండచిలువ

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డి పేట్ మండలంలోని తాండూర్ గ్రామ శివారులోని మంజీరా నది ఒడ్డున గల త్రిలింగ రామేశ్వర ఆలయంలో శనివారం కొండచిలువ కలకలం రేపింది. ఆలయంలోని స్వామివారి గర్భగుడిలోకి కొండచిలువ వచ్చి చేరింది. దీంతో ఆలయ కమిటీ అధ్యక్షుడు దత్తు స్థానిక అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. స్థానిక ఫారెస్ట్ రేంజ్ అధికారి వాసుదేవ్ తన సిబ్బందితో ఆలయానికి చేరుకొని కొండచిలువను పట్టుకొని రిజర్వ్ ఫారెస్ట్ లోకి వదిలేసినట్టు ఫారెస్ట్ రేంజ్ అధికారి వాసుదేవ్ తెలిపారు.

# ఆర్కే డిగ్రీ కళాశాల NSS ఆధ్వర్యంలో NSPC - 2025 పర్యావరణ అవగాహన ర్యాలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో NSPC – 2025 లో భాగంగా కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు నేడు అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కరస్పాండెంట్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ చెట్ల పెంపకం మరియు పర్యావరణ సంరక్షణ గురించి విద్యార్థులు, యువత ఎంతో బాధ్యతతో మన పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి మొక్కలను , చెట్లను కాపాడాలని మరియు కొత్తవాటిని నాటి వాటిని సంరక్షించాలని తెలియజేశారు . ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, రోబోటిక్స్ & టెక్నాలజీ వంటి వాటితో ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈ




తరుణంలో ప్రకృతి వనరులను కాపాడుకొని భవిష్యత్తు తరాలకు మంచి ఆరోగ్యాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులు అందరూ కూడా తమ తమ పరిసర ప్రాంతాలలో మొక్కలను నాటాలని తెలిపారు. Online NSPC (నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ్ కాంపిటీషన్) 2025 లో ప్రతి ఒక్క విద్యార్థి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని Ecomitra e- Cetificate పొందారని తెలిపారు. తదనంతరం ఆర్కే విద్యార్థులు మొక్కలతో భారీ ర్యాలీ చేసి, చెట్లు నాటాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి , డీన్ నవీన్ కుమార్, ప్రిన్సిపల్స్ గోవర్ధన్ రెడ్డి, గంగాధర్, వైస్ ప్రిన్సిపల్స్ బాలు, ప్రభాకర్, రవి, శ్రీధర్, లింగం, నర్సరెడ్డి, రాజు, మీన, శైలజ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యల పైన తహసిల్దార్ కు వినతి వినతి పత్రం ఇచ్చిన

## బిజెపి పట్టణ అధ్యక్షులు ఆగల్ దివిటీ రాజేష్...!

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ బిజెపి అధ్యక్షుడు అగల్ దివిటీ రాజేష్ మహిళా అధ్యక్షురాలు సుజాత శ్రీనివాస్ తో కలిసి స్థానిక తహసీల్దార్ ప్రేమ్ కుమార్ కు శనివారం వినతి పత్రం అందజేశారు అనంతరం పట్టణ అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడంతో విఫలమైందనీ అన్నారు దీని వలన ప్రజలు అసంతృప్తి గా ఉన్నారని తెలిపారు ఇందిరమ్మ ఇళ్ళను అర్హులైన పేదలకు మాత్రమే ఇవ్వాలి రైతులకు సన్న వడ్ల పైన 500 రూపాయల పెండింగ్లో ఉన్న బోనస్ ను



వెంటనే విడుదల చేయలి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామిలో 4000 పెన్షన్ ఇస్తాము అని హామీ ఇచ్చి ఇప్పటికీ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు, మహిళా అధ్యక్షురాలు సుజాత శ్రీనివాస్ మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం ప్రతి మహిళకు నెలకు 2500 ఇస్తాము అని హామీ ఇచ్చారు , రైతు భరోసా రైతులకు ఎకరాకు15000 ఇస్తాము అని హామీ ఇచ్చారువ్యవసాయ కూలీలకు12000 ఇస్తాము అని హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు ఏ హామీ నెరవేర్చకపోవడంతో ప్రజలు ఆవేదన చెందుతున్నార ఈ కార్యక్రమంలో రాష్ట నాయకులు సీనియర్ నాయకులు బాల్ రాజ్ ,శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి , కుచులకంటి,శంకర్, ఉపాధ్యక్షులు వంగపల్లి, కాశినాథ్,కార్యదర్శి, మామిడి,రమేష్ , కోశాధికారి, గజానంద్, మహిళామోర్చా అధ్యక్షురాలు, సుజాత శ్రీనివాస్ యువ నాయకులు హరికృష్ణ,శివ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 100 డయల్ పై స్పందించిన పోలీసులు.. తప్పిపోయిన బాలుడిని అప్పగించిన వైనం

**సూర్య ఆర్మూర్.**



100 డయల్ పై పోలీసులు స్పందించిన తీరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెర్కిట్ గ్రామంలో తప్పిపోయిన రోహిట్ అనే బాలుని విషయమై స్థానికులు 100 డయల్ ద్వారా విషయాన్ని వివరించారు. బాల్కొండ మండలంలోని బస్సాపూర్ గ్రామానికి చెందిన రోహిత్ హాస్టల్ నుండి తప్పించుకొని పెర్కిట్ బస్టాండ్ ప్రాంతంలో ఉండగా స్థానికులు గమనించారు. వివరాలు అడగడంతో నేను హాస్టల్ కు వెళ్ళను అవసరమైతే ఆత్మహత్య చేసుకుంటా అని చెప్పడంతో స్థానికులు ఆందోళన చెందారు. వెంటనే 100 కు డయల్ చేయడంతో స్పందించిన కానిస్టేబుళ్లు దినేష్, శాంతి కుమార్ లుక్షణాల్లో పెర్కిట్ చేరుకొని బాలుని ఆధీనంలోకి తీసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. బాలుడి ద్వారా వివరాలు సేకరించి బాలుడి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అనంతరం వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు సీఐ సత్యనారాయణ గౌడ్ చెప్పారు.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**సూర్య- బిక్కనూర్**

విద్యార్థులు పాఠ్యపుస్త కాలలోని చదువుతోపాటు తమ ఆలోచనలకు అనుగుణంగా ఆలోచనలు చేసి శాస్త్రవేత్తలుగా ఎదగాలని, మండలంలోని సిద్ధిరామేశ్వర్ నగర్ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల సైన్స్ అధ్యాపకుడు ఆనంద్ చెప్పాడు. శనివారం జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అంశంపై పట్టు సాధించి అవగాహన కలిగి ఉండాలన్నారు. దేశ శాస్త్రవేత్త లు సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకొని గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ కిషన్, జూనియర్ వైస్ ప్రిన్సి పల్ దేవలక్ష్మి, అధ్యాపకులు సంతోష్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

# అంతర్ పాఠశాలల క్రీడోత్సవాలకు ఏర్పాట్లు

**సూర్య ఆర్మూర్.**



ఆర్మూర్ పట్టణంతో పాటు మండలంలో అంతర్ పాఠశాలల క్రీడోత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్ల విషయమై సమావేశం నిర్వహించారు. ఆర్మూర్ ఎంఈఓ రాజా గంగారం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు క్రీడా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ విద్య సంవత్సరానికి గాను మండల అంతర్ పాఠశాలల క్రీడల తేదీలను ఖరారు చేశారు. సెప్టెంబర్ 10 11 12 తేదీలలో అర్బన్ క్రీడలు జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలలో నిర్వహించడానికి తీర్మానించారు. అదేవిధంగా సెప్టెంబర్ 15 16 17 తేదీలలో రూరల్ క్రీడలు జడ్పిహెచ్ఎస్ చేపూర్ పాఠశాలలో నిర్వహించడానికి నిర్ణయించారు. అర్బన్ క్రీడల కన్వీనర్ గా లక్ష్మీ నరసయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మల్లేష్ గౌడ్, రూరల్ క్రీడల కన్వీనర్ గా చేతన కుమారి ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంగాధర్ లకు బాధ్యతలు అప్పగించినట్లు ఎంఈఓ పేర్కొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ కు ఘన సన్మానం

**సూర్య, నాగిరెడ్డి పేట్**

ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు అందుకున్న తర్వాత మొట్టమొదటిసారిగా ఎల్లారెడ్డి నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా నాగిరెడ్డిపేట మండల ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా



సన్మానించడం జరిగింది. ఎల్లారెడ్డి పట్టణంలో నిర్వహించిన వికలాంగుల మహాగర్జన సన్నాహక కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా నాగిరెడ్డిపేట మండల శాఖ తరపున పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట మండల గౌరవ అధ్యక్షులు మాదిగ జర్నలిస్టు ఫోరం నాయకులు,కుంటోళ్ల యాదయ్య మాదిగ మండల అధ్యక్షులు తొంట సాయిలు, రాజు నాగరాజు వివిధ గ్రామాల నుండి వచ్చిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# వీధి వ్యాపారుల బలోపేతం కొరకే ఫుడ్ ఫెస్టివల్

## - మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్

**సూర్యఎల్లారెడ్డి**




వీధి వ్యాపారుల బలోపేతం కొరకే ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి బస్టాండ్ లో సిడిఎంఎ ఆదేశాల మేరకు వంద రోజుల ప్రణాళికలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, వీధి వ్యాపారుల ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన ఆహార పదార్థాలను విక్రయించాలని నిర్వాహకులకు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వాసంతి, వార్డు అధికారులు అంజయ్య, జ్యోతి,విష్ణువర్ధన్, కాశిరాం, ప్రదీప్, సంతోష్ రెడ్డి, మెప్మా అర్ పి లు కిరణ్, సోనీ, స్వర్ణలత, తదితర సిబ్బంది పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ తో గేదె మృతి

**సూర్య మాక్లూర్**



ఆలూరు మండలం రాంచంద్రపల్లి గ్రామ శివారులో గుత్ప గ్రామానికి చెందిన దుమ్ముల అశోక్ అనే వ్యక్తికి చెందిన గేదె శనివారం విద్యుత్ షాక్ కు గురై చనిపోవడం జరిగింది.ట్రాన్స్ ఫార్మర్ చుట్టు ఎలాంటి కంచె లేకపోవడం,ట్రాన్స్ ఫార్మర్ కొరకు గద్దె నిర్మించిన ట్రాన్స్ ఫార్మర్ షిఫ్ట్ చేయకపోవడం వలనే ఈ ఘటన జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.గేదె విలువ సుమారు 40 వేలు ఉంటుందని రైతు వాపోయారు.ఇకనైనా విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి ట్రాన్స్ ఫార్మర్ గద్దె పైకి షిఫ్ట్ చేయాలని రైతులు పేర్కొన్నారు.

# బోర్లం పాఠశాలలో CPS విద్రోహ దినం

**సూర్య బాన్సువాడరూరల్**

బాన్సువాడ మండలం బోర్లం ప్రాథమిక పాఠశాలలో CPS విద్రోహదినం/బ్లాక్ డే సందర్భంగా శనివారం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపా రు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత తెలంగాణలో CPS ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే ఇప్పటికీ ఆ వాగ్దానం నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేనిపక్షంలో ఉద్యోగుల JAC పిలుపు మేరకు సెప్టెంబర్ 1న హైదరాబాద్ నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్లో లక్షమంది ఉద్యోగులు ఐక్యంగా చేరినిరసన వ్యక్తం చేయ నున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు గోపి, చైతన్య, సత్యనారాయణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెద్ద కోడప్గల్ ఉన్నత పాఠశాలలో టిఎల్ఎం మేళా

**సూర్య పెద్ద కొడప్గల్**

పెద్ద కొడప్గల్ ఉన్నత పాఠ శాలలో శనివారం ఉపాధ్యా యుల బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా మండలం లోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తమ తమ సామాగ్రిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక పద్ధతులలో బోధన సామాగ్రిని వినియో గిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు. తాసిల్దార్ దశరథ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపా ధ్యాయురాలు కమల, వడ్లం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వల్లభరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాక్య పిఆర్టియు మండల అధ్య క్షులు జగదీష్ ప్రధాన కార్యదర్శి కిషోర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక గాంధీ చౌక్ వద్ద శనివారం అమావాస్య సందర్భంగా మండల కేంద్రంలోని అమావాస్య అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్ర సాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద సేవా సమితి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.